ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధే ధ్యేయం

- మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి
- కక్ష సాధింపు, అణచివేత రాజకీయాలకు తావివ్వలేదు

వర్ని మండల నాయకులతో మాట్లాడుతున్న మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, మే 5 : ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని మాజీ స్పీకర్, పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారాన్ని ఆయన స్వగృహంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడారు. తన 47 ఏండ్ల సుధీర్ఘ రాజకీయాల్లో తానెప్పుడూ ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు, అణచివేత ధోరణితో కూడిన రాజకీయాలు చేయలేదన్నారు. తాను మంత్రి, స్పీకర్ లాంటి పెద్ద పెద్ద పదవులు చేశానని చెప్పారు. పేదల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పని చేశారని అన్నారు. కానీ.. తాన దగ్గర ఉండి పదవులు అనుభవించి, కోట్లాది రూపాయలు సంపాదించుకొని తనను మోసం చేసిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. రాబోయే రోజుల్లో పరిస్థితులు భిన్నంగా మారుతాయని, ఏ పార్టీ అధికారంలో ఉంటుందో చెప్పలేమని, తనకూ సమయం వస్తుందన్నారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లింది కేవలం వడ్డ మీద పొల్లు అని, నిజమైన, బలమైన వడ్ల గింజలాంటి కార్యకర్తలు తన వెన్నంటే ఉన్నారని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ తిరిగి వచ్చినా పార్టీలోకి తీసుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా లస్కర్‌నాయక్

మాచారెడ్డి, మే 5 : బీఆర్ఎస్ మాచారెడ్డి మండల యూత్ అధ్యక్షుడిగా లస్కర్ నాయక్‌ను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం నియామకపత్రం అందజేశారు. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కష్టపడి పని చేస్తున్నాడని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని లస్కర్ నాయక్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, భూక్యా నర్సింహులు, హంజీ నాయక్, బూస శ్రీను, కూచని శేఖర్, శ్రీనివాసాచారి తదితరులు ఉన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కాంగ్రెస్, బీజేపీలను ఓటుతో తరిమి కొట్టండి

బోర్లంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మాకూర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి
- జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

బాన్సువాడ రూరల్/మాచారెడ్డి/ఎల్లారెడ్డి/ గాంధారి, మే 5 : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా మండలంలోని బోర్లం గ్రామంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తుత్తి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని, దేశ సంపదను అంబాని, ఆదానికి కట్టబెట్టుతున్న బీజేపీని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కుతో తరిమి కొట్టాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి గ్రామానికి వచ్చిన భాస్కర్‌రెడ్డికి మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్, నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పర్వంరెడ్డి, కాశీరాం, సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, రాజారాం, ఆనంద్, సత్యం, విద్యాసాగర్‌రెడ్డి, జలీల్, మెహరాజ్, సులేమాన్, సంతోష్, చిన్నసాయిలు, గంగారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు లోయపల్లి శ్రీధర్‌రావు, మాజీ సర్పంచ్ హంజీనాయక్, తొకల కిషన్, అబ్దుల్‌ఖాన్, భాస్కర్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరపున ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఉంటేనే తెలంగాణకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిసి గాలి అనిల్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

గజ్యానాయక్‌తండా లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నా బీఆర్ఎస్ నాయకులు

గాంధారిలో..

గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి

ఎల్లారెడ్డి రూరల్, మే 5: జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో గిరిజన యూనివర్శిటీ, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తానని ఏఐఎఫ్‌బీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గుర్రపు మచ్చేందర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీచౌక్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదన్నారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

తాటాకు చప్పుళ్లకు ప్రజలు భయపడవద్దు

- మీకు అండగా నేనున్నాను
- దొంగ గొర్రెలే గోడలు దుంకుతున్నాయి
- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, మే 5: తాటాకు చప్పుళ్లకు ప్రజలు భయపడవద్దని, అండగా తానున్నానని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఆదివారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, గాంధీచౌక్, డెయిలీ మార్కెట్, వైశ్యభవన్, శివాజీ చౌరస్తాల మీదుగా రామాలయం వరకు కొనసాగింది. రామాలయం వద్ద ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తాము అధికారం చేపట్టగానే ఆరు గ్యారెంటీలు, 13 హామీలను ప్రజలకు అందజేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, ఐదు నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. దొంగ గొర్రెలు గోడ దుంకుతున్నాయని.. అసలైన పులులు ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాయని ఆయన పార్టీ మారుతున్న వారిని ఉద్దేశించి అన్నారు. ప్రజా సమస్యలు తీర్చేవాడే నాయకుడన్నారు. ఓట్ల కోసం ప్రజలను బెదిరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల అధ్యక్షులు ఏగుల నర్సింహులు, పటేల్ సాయిలు, నాయకులు పద్మా శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్, నునుగొండ శ్రీనివాస్, నీలకంఠం అప్ప, కపిల్‌రెడ్డి, భూంగారి రాము, ఇమ్రాన్, బర్కత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు

కామారెడ్డి, మే 5 : ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. కామారెడ్డి ఆర్డీవో, మద్నూర్, ఎల్లారెడ్డి తహసీల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలేటేషన్ సెంటర్లలో వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో 4,546మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, పోలీసు, ఇతర పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోనున్నారని తెలిపారు. సోమ, మంగళ వారాల్లో ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్
- గాంధారి మండలంలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

గుర్జాల్‌లో ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

గాంధారి, మే 5: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. గాంధారి మండల కేంద్రంతోపాటు గుర్జాల్, బ్రాహ్మణ్‌పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం కుప్పలతో పాటు ధాన్యంలో తేమ శాతాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం చేయాలని, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు.

తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో, ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాంటా పూర్తికాగానే ధాన్యాన్ని లారీల్లో మిల్లులకు తరలించాలన్నారు. అనంతరం మండలంలోని పంచ కృష్ణ ఆగ్రో రైతు మిల్లును ఆయన సందర్శించారు. రైస్‌మిల్లు యజమానులు ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయించాలని సూచించారు. ఆయనవెంట పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న అధికారి

పోలింగ్ శాతం పెంపునకు కృషి చేయాలి

ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్ జీ తివారి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు తివారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మే 5 : ఓటింగ్ శాతం పెంపునకు అధికారులు కృషి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్ జీ తివారి అన్నారు. కామారెడ్డిలోని ఆదర్శనగర్ దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని అదివారం ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రం లో ఉన్న ఓటర్ల వివరాలను బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా జరిగేలా ఎన్నికల అధికారులు చూడాలని తెలిపారు. జిల్లాలో 6,80,921 మంది ఓటర్లు ఉన్నారని వారి కోసం 913 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఆర్డీవో రఘునాథ్‌రావు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలన

ఎల్లారెడ్డి, మే 5: నియోజకవర్గ కేంద్రం ఎల్లారెడ్డి లోని జీవదాన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్ జీ తివారి ఆదివారం పరిశీలించారు. ఈవీఎంలతోపాటు పోలింగ్ సామగ్రిని జీవదాన్ పాఠశాలలో పోలీసు బందోబస్తు మధ్య భద్రపరి చారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, నోడల్ అధికారి రఘునాథ్, తహసీల్దార్ మహేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం

రామారెడ్డి, మే 5: మండలంలోని గిద్ద గ్రామ మాజీ సర్పంచ్ ప్రభులింగం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. బాధిత కుటుంబానికి నారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో నారెడ్డి మోహన్‌రెడ్డి ఆదివారం కొంత ఆర్థిక సహాయంతోపాటు 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయనవెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

నస్రుల్లాబాద్, మే 5 : బీర్కూ ర్ మండల కేంద్రానికి చెందిన టేకు మహేశ్ అదృశ్యమైనట్లు ఎస్సై రాజశేఖర్ ఆదివారం తెలిపారు. ఈ నెల 2వ తేదీన గ్రామంలోని కల్లు దుకాణంలో కల్లు తాగి వస్తానని ఇంటి నుం చి వెళ్లాడన్నారు. రాత్రి వరకూ ఇంటికి రాకపోవడంతో కు టుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ కడుపులో నుంచి ఎనిమిది కిలోల కణతి తొలగింపు

ఎల్లారెడ్డి, మే 5: ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానలో మహిళకు ఆదివారం ఆపరేషన్ నిర్వహించి ఎనిమిది కిలోల కణతిని తొలగించారు. డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డె గంగవ్వ కడుపునొప్పితో బాధపడుతూ దవాఖానలో చేరింది. ఆమె కడుపులో కణతి ఉన్నట్లు డాక్టర్ గుర్తించారు. ఆదివారం శస్త్రచికిత్స చేసి కణతిని తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నదని డాక్టర్ తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

జంగంపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

భిక్కనూరు, మే 5 : మండలంలోని జంగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మెంగని బాల్‌చంద్రం, విండో వైస్ చైర్మన్ వాసు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శివలింగం, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I PULLURI MEENA D/O PULLURI GANGADHAR(OLD NAME) IS HERE BY DECLARE THAT CHANGE MY NAME AS **PANDENA DEVAKI W/O PANDENA BHUMESHWER** (NEW NAME) R/O H.NO: 3-54/1 VIL: KUKUNUR MDL:VELPUR DIST: NIZAMABAD.TS.

NTZ-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ఇతర అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆల్ఫాజోలం పట్టివేత

భిక్కనూరు, మే 5: మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్న ఓ ముఠాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ సంపత్, ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామశివారులో శనివారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. కారులో కొంత మంది నిషేధిత ఆల్ఫాజోలం మందును అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు సమాచారం అందుకున్నారు. పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో ఉన్న పెట్రోల్ బంకు పక్కన నిలిపి ఉంచిన కారును స్వాధీనం చేసుకొని అందులో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారయ్యారు. ఆ ముగ్గురు ఇచ్చిన సమాచారం మేరకు బీటీఎస్ వద్ద మరొకరిని పట్టుకున్నారు. వారి నుంచి రూ.2.50 లక్షల విలువ గల ఆల్ఫాజోలం, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.37 వేల నగదుతో పాటు కారును సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరపర్చినట్లు సీఐ సంపత్, ఎస్సై సాయికుమార్ తెలిపారు. వారిని 14 రోజులు రిమాండ్ కోసం నిజామాబాద్ జైలుకు తరలించామని పేర్కొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్, 'ఇంటి నుంచి ఓటు'

మద్నూర్/ పెద్దకొడప్‌గల్, మే 5: మద్నూర్ తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను అధికారులు, ఉద్యోగులు ఆదివారం వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగుల కోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని శనివారం నుంచి కల్పించింది. దీంట్లో భాగంగా మద్నూర్ తహసీల్ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం నియోజకవర్గంలోని చాలా మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలో పలువురు వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలింగ్ సిబ్బంది సూచిస్తున్నారు.

మద్నూర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగిని

పెద్దకొడప్‌గల్‌లో ఇంటి వద్ద ఓటు వేసిన వృద్ధురాలు

రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ

ఎల్లారెడ్డి రూరల్, మే 5: బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని, దానిని లోక్ సభ ఎన్నికల్లో ఓడించాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేండ్లలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండినా.. రైతులు, రైతు కూలీల పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని విమర్శించారు. రైతు అభివృద్ధి పట్టని బీజేపీకి ఓటు వేయొద్దని కోరారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు, మెదక్ జిల్లా ముఖ్య కార్యదర్శి బైరం, మెదక్ జిల్లా సేవాదళ్ బాధ్యుడు జైరుద్దీన్, మెదక్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మామిడి సీతారాములు, ఎల్లారెడ్డి నాయకులు వినోద్‌గౌడ్, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.